క్లుప్తంగా

నల్లబ్యాడ్జీలతో నిరసన

ఖమ్మంమయూరిసెంటర్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పని చేస్తున్న ఉద్యోగులు మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని ఖమ్మం డీఆర్‌డీఏ కార్యాలయంలోని సిబ్బంది బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వేతనాలపై ఆధారపడి పని చేస్తున్న తమకు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

అవగాహన సదస్సు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ డీటీఓ రమణలు రోడ్డు ప్రమాదాల నివారణపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు స్వర్ణలత, ట్రాఫిక్ సీఐ మోహన్‌బాబు, ఎస్ఐ రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ సిబ్బందికి జీతాలు చెల్లించాలి

కామేపల్లి: కేజీబీవీ సిబ్బందికి సమ్మె కాలపు జీతాలను వెంటనే చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నల్లమోతు శ్రీనివాసరావు, ఎం.నరసింహారావు బుధవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: శ్రీ అభయ ఆస్పత్రి, కూరపాటి పిల్లల వైద్యశాల చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యాన ఇటీవల డాక్టరేట్ పొందిన కొరిపల్లి శ్రీనివాస్‌ను అభయ ఆస్పత్రిలో బుధవారం సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది నాగేశ్వరరావు, నజీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

రఘునాథపాలెం: రఘునాథపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ ఏర్పాటు దృష్ట్యా నేడు(గురువారం) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ జె శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

అవార్డుపై రాద్ధాంతం..

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రజాయుద్ధనౌకగా పేరుగాంచిన గద్దర్‌కు పద్మ అవార్డు విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ రాద్ధాంతం చేయడం సరికాదని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రునాయక్ తెలిపారు. బుధవారం ఖమ్మం బీకేబజార్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ వామపక్ష భావజలం కలిగిన వారిని చేర్చుకున్న విషయాన్ని బండి సంజయ్ మర్చిపోయినట్టున్నారని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలోనూ ఆయన ప్రకటన ఖండనీయమని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు జంగిపల్లి రవి, ఉపేంద్ర, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బుర్రా మహేష్ కుటుంబాన్ని ఆదుకోవాలి



నివాళులర్పిస్తున్న కూరాకుల, తదితరులు

కూసుమంచి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తన అవయవదానంతో నలుగురికి ప్రాణభిక్ష పెట్టిన బుర్రా మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం కోరారు. బుధవారం చేగొమ్మలో మహేష్ చిత్రపటానికి నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు పగడాల నాగరాజు, గుమ్మా రోషయ్య, బారి మల్సూర్, ఇందుమతి, బడేటి శ్రీనివాసరావు, దాసరి వెంకన్న, రామకృష్ణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే కూసుమంచి గ్రామానికి చెందిన అర్చకులు దేవులపల్లి శివరామయ్యశర్మ అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం కుటుంబసభ్యులను ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సైలు నాగరాజు, సంతోష్ పరామర్శించి శివరామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	28		20
బెండకాయ	44	పాలకూర	3
పచ్చిమిర్చి	26		20
కాకర	48	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	54	తోటకూర	3
దొండ	36		20
పొట్లకాయ	34	గోంగూర	4
చిక్కుడు	58		20
గోరుచిక్కుడు	44	మెంతికూర	2
క్యాబేజీ	34		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		40
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	34		25
క్యాప్సికం	68	-ఖమ్మం వ్యవసాయం	

అర్హులకు పథకాలు అందించాలి

కదం తొక్కిన మాస్‌లైన్ ప్రజాపంథా

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యాన మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. గ్రామసభలో ప్రకటించిన జాబితాలో అనేక తప్పుడు తడకలు ఉన్నాయని, పథకాల మంజూరులో రాజకీయ జోక్యం లేకుండా మరోసారి సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌లకు వినతి పత్రాలు అందించారు.



ఖమ్మంరూరల్: ధర్నా చేస్తున్న మాస్‌లైన్ నాయకులు

● ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆవుల అశోక్ ఆధ్వర్యాన నాయకులు నయాబజార్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.శిరోమణి, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, నాయకులు కె.శ్రీను, సత్తార్, కె.శ్రీనివాస్, నరసింహారావు, లెనిన్, జాస్మిన్, రామారావు, శారద, సుజాత, వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

● కామేపల్లి: కామేపల్లి తహసీల్ ఎదుట పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యుడు ఎన్వీ రాకేశ్ ఆధ్వర్యాన ఆందోళన చేసి తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి సందీప్, గుగులోత్ తేజనాయక్, చల్లా రాజు, అజ్మీర కిషన్, బిక్కసాని భాస్కర్, పులకాని సత్తిరెడ్డి, వేములపల్లి వీరన్న, తాటి పాపారావు, గుమ్మడి సరోజిని, రావుల నాగేశ్వరరావు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

● రఘునాథపాలెం: రఘునాథపాలెం తహసీల్ ఎదుట పార్టీ జిల్లా నాయకురాలు ఆవుల మంగతాయి ఆధ్వర్యాన ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కేలోత్ లక్ష్మణ్, నాయకులు జరపల దేవల, ధరావత్ లక్ష్మణ్, మేక రామనాథం, పి.రామారావు, పి.పిచ్చయ్య, నరసింహారావు, ఇస్లావత్ రమేష్, కేలోతు సేవ, లక్ష్మీనారాయణ, రవి, చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

● నేలకొండపల్లి: స్థానిక తహసీల్ ఎదుట పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి పగిడికత్తుల రామదాసు ఆధ్వర్యాన నిరసన తెలిపి వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిర్రా భిక్షం, రామదాసు, అనిత, నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

● ఖమ్మంరూరల్: మండలంలోని ఎంవెంకటాయపాలెంలో పార్టీ పాలేరు డివిజన్ సెక్రటరీ మలీదు నాగేశ్వరరావు ఆధ్వర్యాన మాస్‌లైన్ నాయకులు ధర్నా చేశారు. ఎన్నికల సమయాన హామీలు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ నాయకులు పుచ్చకాయల శ్రీను, ఎడ్లపల్లి ఉపేందర్, ఎం.వెంకన్న, బండెల లలిత, ఊసు మోహన్‌రెడ్డి, జి. మాధవరావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

● తిరుమలాయపాలెం: స్థానిక తహసీల్ ఎదుట పార్టీ జిల్లా నాయకుడు రేపాకుల శివలింగం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హన్మంతరావు, బానోత్ శంకర్, పులిగుజ్జు వెంకటస్వామి, మీగడ సత్యం, చింతలపూడి శ్రీనివాసరావు, ఎలమంచి, రాయింఢ్ల చిరంజీవి, రామనబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ మేళాకు 81 దరఖాస్తులు



అధికారులకు సూచనలు చేస్తున్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ రెవెన్యూ విభాగ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు బుధవారం కార్యాలయంలో రెవెన్యూ మేళా ఏర్పాటు చేశారు. ఈ మేళాలో 81 మంది దరఖాస్తు చేసుకోగా అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లా, రెవెన్యూ అధికారి జి.శ్రీనివాసరావు ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేశారు. పేర్ల సవరణ, ఇంటి నంబర్, అధిక పన్ను వంటి సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇక మేళాను మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అల్లీపురం ప్రాంతవాసుల కోసం ఈ నెల 30న ఆ ప్రాంతంలోనే రెవెన్యూ మేళా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

స్నేహ బృంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని నయాబజార్ సెంటర్‌లో స్నేహ బృంద ఫౌండేషన్ ఆధ్వర్యాన పేదలకు అన్నదానం చేశారు. మహిళల మిత్ర బృందం నగదును జమ చేసి ప్రతీ నెల ఒక రోజు అన్నదానం చేస్తున్నారు. ఈనేపథ్యాన బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని వయోజన విద్యా ఉప సంచాలకుడు అనిల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు ఉషా, వసుంధర, కళావతి, లతా, ఇందు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని మౌంట్‌ఫోర్ట్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గుండాల కృష్ణ తదితరుల ఆధ్వర్యాన బుధవారం ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ మాట్లాడగా.. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వంజాకు లక్ష్మీనారాయణరావు, కోశాధికారి రమేష్‌బాబు, కార్యవర్గ సభ్యులు హనుమాన్, ప్రవీణ్, వైవీ శర్మ, శివకుమార్, లక్ష్మణబాబు, భవానిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వినతులు

● గ్రానైట్ పరిశ్రమలను కాపాడాలి..



మంత్రిని సన్మానించి జ్ఞాపిక అందిస్తున్న గ్రానైట్ అసోసియేషన్ బాధ్యులు

ఖమ్మంఅర్బన్: రాష్ట్రంలో గ్రానైట్ పరిశ్రమలను కాపాడాలంటూ బుధవారం గ్రానైట్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లో రాష్ట్ర గ్రానైట్ అసోసియేషన్ నేత, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు సాధు రమేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాటిబండ్ల యుగంధర్, కమర్తపు గోపాలరావు తదితరులు వినతి పత్రం అందించారు. పరిశ్రమలకు రాయితీలు అందించాలని, అనుమతులు సులువుతరం చేయాలని వినతిలో పేర్కొన్నారు.

● నగర సమస్యలపై..

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం 23, 24వ డివిజన్ ముస్తఫానగర్ రోడ్డులో మార్గ సూచికలు, స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లాకు బీజేపీ నేతలు బుధవారం వినతి పత్రం అందజేశారు. బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు మార్తి వీరభద్రప్రసాద్, గడీల నరేష్, మంద సరస్వతి, శేఖర్, సుధాకర్, రాజేష్, వీరాస్వామి, రిగాన్, రవి రాథోడ్, మాధవ్, రాము, జగదీష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల శ్రీ కోటమైసమ్మతల్లి దేవాలయం హుండీ ఆదాయాన్ని ఖమ్మం దేవాదాయశాఖ విభాగపు పరిశీలకుడు వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో బుధవారం లెక్కింపు చేపట్టారు. దీంతో మొత్తం రూ.24,678 ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి నల్లమోతు శేషయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బాచిమంచి పుల్లయ్యశర్మ, సిబ్బంది శ్రీనివాసరావు,సత్యమయ్య పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

● ఉచిత మెడికల్ క్యాంప్‌ను..

ఖమ్మం మామిళ్లగూడెం: సీపీఎం ఖమ్మం టూటౌన్ కమిటీ ఆధ్వర్యాన నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా ఫిబ్రవరి మొదటి తేదీ శనివారం ఖమ్మం మంచికంటి హాల్‌లో ఉచిత మెడికల్ క్యాంపును జయప్రదం చేయాలని ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, బీవీకే ట్రస్ట్ చైర్మన్ వై.శ్రీనివాసరావు కోరారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరకు క్యాంపు జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

● మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని..



మాట్లాడుతున్న వీరభద్రం

నగరంలో మాల మహానాడు ఆధ్వర్యాన ఈ నెల 31న జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం కోరారు. బుధవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో లింగాల రవికుమార్, కనకరాజు, నారుమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రచారం

కూసుమంచి/ఖమ్మంమామిళ్లగూడెం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పన్నాల గోపాల్‌రెడ్డి బుధవారం కూసుమంచిలోని జెడ్పీ హైస్కూల్‌లో ప్రచారం చేశారు. తనను గెలిపిస్తే విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి, టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు, ప్రైవేట్ పాఠశాలలను నిషేధించాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. గుండెబోయిన నాగేశ్వరరావు, కాట్ల జగన్నాథం, సుభాని తదితరులు పాల్గొన్నారు.

నియామకాలు

● చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్‌గా సూర్యనారాయణరెడ్డి



యరబోలు సూర్యనారాయణరెడ్డి

నేలకొండపల్లి: చెరుకు అభివృద్ధి మండలి (సీడీసీ) చైర్మన్‌గా కూసుమంచి మండలం ఈశ్వరమాధారం గ్రామానికి చెందిన యరబోలు సూర్యనారాయణరెడ్డి నియమితులయ్యారు. అంతేకాక నేలకొండపల్లి సీడీసీ డైరెక్టర్లుగా గుడిమళ్ల మధు, జోగుపర్తి కృష్ణారావు, వై.కోటయ్య, కె.అప్పారావులను నియమిస్తూ షుగర్ డైరెక్టర్, కేన్ కమిషనర్ డాక్టర్ జి.మల్సూర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

● పరీక్షల అసిస్టెంట్ కమిషనర్‌గా రమేష్

ఖమ్మం సహకారనగర్: జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్‌గా(ఏసీ) నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమేష్ బాధ్యతలు స్వీకరించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ తెలిపారు. ఇటీవల కాలంలో రఘునాథపాలెం ఎంఈఓకు ఏసీగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించగా.. ఆయన పని ఒత్తిడి ఉందని విన్నవించడంతో రమేష్‌కు బాధ్యతలు అప్పగించామన్నారు.


● సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గానికి తొలిసారిగా ఎన్నికైన 'నున్నా'..

ఖమ్మంమయూరిసెంటర్: ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగిన సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలు జరుగగా.. నూతన రాష్ట్ర కమిటీకి 60 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు నున్నా నాగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటలో తెలిపారు. ఈనేపథ్యాన రాష్ట్ర కార్యదర్శిగా జాన్‌వెస్లీని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోగా, 15 మందితో కార్యదర్శివర్గంలో ఖమ్మం జిల్లా నుంచి పోతినేని సుదర్శన్‌తో పాటు తనకు మొదటిసారిగా ఎన్నుకున్నట్లు చెప్పారు. అంతేకాక రాష్ట్ర కమిటీలోకి యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావులకు ప్రాతినిధ్యం లభించగా.. ప్రత్యేక ఆహ్వానితులుగా బుగ్గవీటి సరళను తీసుకున్నారని తెలిపారు.

● పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మస్తాన్..

తిరుమలాయపాలెం: పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మండలంలోని తిప్పారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గోకినపలి మస్తాన్ ఎన్నికయ్యారు. మంగళవారం ఖమ్మంలోని అంబేడ్కర్‌భవన్‌లో జరిగిన సభలో ఆయనను ఎన్నుకున్నారు.

ఏఐకేఎస్ మహాసభలు ప్రారంభం



మాట్లాడుతున్న గోవిందరాజు

ఖమ్మంరూరల్: మండలంలోని కస్నాతండా, కాచిరాజుగూడెంలలో ఏఐకేఎస్ మహాసభలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభలో రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గోవిందరావు మాట్లాడుతూ.. ఎరువులు, పురుగు మందుల రైతులకు ఎక్కువ సబ్సిడీతో అందించాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామినాధన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిడకంటి చినవెంకటరెడ్డి, ఎ.రామ్మూర్తినాయక్, వెంకన్న, ఉపేందర్‌రెడ్డి, బి.జగన్, ఎం.లాలయ్య, హరి, పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తనిఖీలు, పరిశీలనలు

● డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన మేయర్

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని డంపింగ్ యార్డ్‌ను మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం సందర్శించి యార్డ్‌లో వ్యర్థాలను తొలగించి మొక్కలను నాటిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 8 ఎకరాల్లో 6వేలకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు. త్వరలోనే ఏ రోజు వ్యర్థాలు ఆరోజే శుభ్రం చేసి బయటకు తరలించే ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి బెల్లం రాధిక తదితరులు పాల్గొన్నారు.

● సొసైటీ ఎరువుల గోదాంను పరిశీలించిన డీఏఓ

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేటలో గల ఏదులాపురం ప్రాథమిక సహకార సంఘం ఎరువుల గోదాంను డీఏఓ వెంకయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్సిడీపై రైతులకు సొసైటీ ద్వారా అందించాలని సీఈఓ మహ్మద్ అలీని ఆదేశించారు. ఎరువుల అమ్మకానికి లైసెన్స్ లేదని, గోదాంకు లారీలు వెళ్లడానికి దారి లేదని డీఏఓ దృష్టికి రావడంతో గోదాంకు వెళ్లే దారిని సరిచేయించి, లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఉమానగేష్ తదితరులు పాల్గొన్నారు.

● డివిజన్లలో కేఎంసీ కమిషనర్ పరిశీలన

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 21, 41వ డివిజన్‌లలో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్ల వెంట వ్యర్థాలు, డ్రెయినేజీల్లో మురుగును పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా తీశారు. పారిశుధ్ద్య చేయడానికి కార్మికులు రావడం లేదని 21 డివిజన్ స్థానికులు కమిషనర్‌కు తెలపగా వారి హాజరును పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయాలని, శానిటరీ సూపర్‌వైజర్‌కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లకారం ట్యాంక్‌బండ్‌ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

● 'వీ కెన్ లెర్న్' స్పోకెన్ ఇంగ్లిష్‌ను పరిశీలించిన డీఈఓ..

ఖమ్మంరూరల్: మండలంలోని జలగంనగర్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థుల ఆంగ్ల భాష మాట్లాడే నైపుణ్యాలను బుధవారం డీఈఓ సోమశేఖరశర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు రకాల ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి ఎస్సెస్సీ విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దే దిశగా సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.శ్యాంసన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● కస్తూర్బా పాఠశాలలో జీసీడీఓ తనిఖీ

కూసుమంచి: మండలంలోని కస్తూర్బా బాలికా పాఠశాలను బుధవారం రాష్ట్ర గర్ల్స్, చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి శిరీష తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల ప్రగతిని పరీక్షించారు. వంటగది, సరుకుల నాణ్యతను పరిశీలించాక పది, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారి తులసి, సీఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవికుమార్, ఎస్ఓ అజితకుమారి పాల్గొన్నారు.

దాణా, వాటర్ ఫిల్టర్ల వితరణ



దాణా వితరణ ఇస్తున్న సేవా సమితి సభ్యులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గోశాలలు, అగన్‌వాడీ కేంద్రాలకు దాల్ మిల్ యజమానులు, గోప్రేమికులు, మార్కెట్ వ్యాపారులు, స్తంభాద్రి సేవా సమితి సభ్యుల సహకారంతో రూ. 61 వేల విలువ కలిగిన దాణా, వాటర్ ఫిల్టర్లను వితరణ చేశారు. నగరంలోని గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల, టేకులపల్లిలోని శ్రీ వెంకటేశ్వర మందిరం గోశాలలకు దాణా వితరణతో పాటు వేముల కృష్ణారావు సహకారంతో పంతంగి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం, శ్రీవేణి సహకారంతో త్రీటౌన్‌లోని మార్కెట్ వద్ద ఉన్న అంగన్‌వాడీ కేంద్రం, శ్రీనివాసనగర్ అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి కాలం దృష్ట్యా వాటర్ ఫిల్టర్లను అందించారు. ఈ కార్యక్రమాల్లో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, మల్లేశం, రామారావు, నవీన్, సూర్యనారాయణ, యల్లారావు, భద్రయ్య, నాగేశ్వరరావు, సుబ్బారావు, దాతలు బాబురావు, శ్రీనివాసరావు, భాస్కర్, కృష్ణారావు, రమేష్, నారాయణ, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు ఫీల్డ్ అసిస్టెంట్ల మొర



ఎంపీడీఓకు సమస్యను వివరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

కామేపల్లి: నాలుగు సంక్షేమ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఎంపికైన జాబితాలో తామే లబ్ధిదారులను ఎంపిక చేశామంటూ కూలీలు తమను ఇబ్బంది పెడుతున్నారని బుధవారం స్థానిక ఎంపీడీఓ రవీందర్‌కు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. 2023–24లో ఉపాధి హామీలో 20 రోజులు పని చేసిన వారి పేర్లనే ఆన్‌లైన్ ద్వారా ఎంపిక చేశామని, ఏమైనా అనుమానాలు ఉంటే ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చి తమ సమస్యను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా కోశాధికారి ధరావత్ మాన్‌సింగ్, వెంకటనర్సయ్య, మంజుల, కమలకుమారి, కోటేశ్వరరావు, ముత్తిలింగం, చంద్యా, పర్యా తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాను అరికట్టాలి

నేలకొండపల్లి: మండలంలో ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తున్నారని వాటిని వెంటనే అరికట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందించారు. నాయకులు మన్నె కృష్ణారావు, సయ్యద్ మోహినుద్దీన్, కె.నాగేశ్వరరావు, తొగాటి నాగచారీ, నాగసాయి, నరసింహారావు, గణేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జూదం ఆడుతున్న నలుగురి అరెస్ట్

ఖమ్మంక్రైం: జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను టూటౌన్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. రమణగుట్ట ప్రాంతంలోని సాగర్ కాల్వ ఒడ్డున జూదం ఆడుతున్నారని సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. దీంతో ఇద్దరు వ్యక్తులు పారిపోగా నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.6,380 నగదు స్వాధీన చేసుకున్నట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.

రామదాసు ఉత్సవాలకు వేళాయె..

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీతారాములు

నేలకొండపల్లి: వచ్చే నెల 1, 2, 3 తేదీల్లో నిర్వహించే కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం రామదాసు ధ్యాన మందిరంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుండగా.. ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, గ్రామ పెద్దలు రాయపూడి శ్రీనివాసరావు, తెల్లగొర్ల లింగస్వామి, వాసం లక్ష్మయ్య, దేవరశెట్టి లక్ష్మణ్‌రావు, జీ.వీ.ఆర్.గుప్తా, చిన్నంశెట్టి రాంబాబు, కడియాల నరేష్, విద్వత్ కళాపీఠం ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, మన్నె కోటేశ్వరరావు, నంచర్ల దేవీప్రసాద్, మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు..

పరమ భక్తగ్రేసరుడు, భద్రాద్రి నిర్మాత కంచర్ల గోపన్న (భక్త రామదాసు) జయంతి ఉత్సవాలను వచ్చే నెల 1, 2, 3 తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, జిల్లా కలెక్టర్ సౌజన్యంతో నేలకొండపల్లి భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యాన అంగరంగవైభవంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ ఉత్సవాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనుండగా.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావులతో పాటు ఎంపీ, ఎమ్మెల్సీలు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు సంగీత విద్వాంసులు, నృత్య కళాకారులు, సాహిత్య ప్రముఖలతో సంగీత నృత్య, సాహిత్య ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈనేపథ్యాన గతంలో లేని ఆడిటోరియంను మంత్రి పొంగులేటి చొరవతో ఏర్పాటు చేసి ప్రారంభించారు.